


# కరపత్రం

SINCE 2014

ఆదివారం మే 18 2025 సంపుటి :0 సంచిక :215 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

# మహిళలే దేశానికి ఆదర్శం




## అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్,మే17: మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



మిగతా 2లో

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట



మిగతా 2లో

భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

## కేటీఆర్ ఫారిన్ వెళ్లగానే.. బీఆర్ఎస్ ఎల్పీ చీలిక:

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



మిగతా 2లో

హైదరాబాద్: బీఆర్ఎస్ లెజిస్లేచర్ పార్టీ చీలిక దిశగా అడుగులు వేస్తోందని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ విదేశాలకు వెళ్లగానే ఆ పార్టీ ఎమ్మెల్యేలు రెండుగా చీలిపోవడం పక్కా అన్నారు. బీఆర్ఎస్ లో నాలుగు స్తంభాలాట నడుస్తోందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావు, కవితకు మద్దతు గా ఉంటున్నారని చెప్పారు. శనివారం (మే 17) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజ తోత్సవాల సందర్భంగా కూడా హరీశ్ రావు, కవితకు ప్రాధాన్యం దక్కలేదని అన్నారు. కవిత ఒంటరయ్యారని అన్నారు.

## సచివాలయం వద్ద ఇజ్రాయెల్ జాతీయ జెండా తొలగింపు.. యువకుడిపై కేసు

మిగతా 2లో

# త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ: మంత్రి పొన్నం

హైదరాబాద్: త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం (మే 17) జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో హైదరాబాద్ ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్?లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్ వీ కర్ణన్, జోనల్ కమిషనర్?లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మాన్సూన్ యాక్షన్ ప్లాన్, SNDP, పారిశుధ్యం, ఇంజనీరింగ్ నిర్వహణ, స్ట్రీట్ లైట్స్‌పై చర్చించారు.

మిగతా 2లో



## క్రికెట్ ఆడుతుండగా వర్షం..

### చెట్టు కిందికి వెళ్లిన యువకులపై పిడుగుపాటు .. మెదక్ జిల్లాలో విషాదం



మిగతా 2లో

## రామోజీ ఫిల్మ్‌సిటీకి మిస్‌వరల్డ్ పోటీదారులు




హైదరాబాద్: మిస్‌వరల్డ్ పోటీదారులు శనివారం సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్‌సిటీకి విచ్చేశారు. ప్రత్యేక బస్సుల్లో చేరుకున్న విదేశీ ముద్దుగుమ్మలకు రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రతినిధులు, అధికారులు.. ముత్యాల దండలు వేసి, కుంకుమ బొట్లు పెట్టి సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామోజీ ఫిల్మ్‌సిటీ సైనేజ్ వద్ద గ్రూప్ ఫొటోకు సుందరీమణులు పోజులిచ్చారు. అనంతరం ఫిల్మ్‌సిటీ అందాలను 108 మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు తిలకించారు.

## మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు స్పోర్ట్స్ డే ఈవెంట్



హైదరాబాద్: మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు స్పోర్ట్స్ డే ఈవెంట్ నిర్వహించారు. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన పలు క్రీడల్లో కంటెస్టెంట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం పది స్పోర్ట్స్ ఈవెంట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు హాజరయ్యారు.

# చిరుధాన్యాలతో రైతులకు ఎంతో మేలు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 17**

ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో పసునూటి మల్లయ్య చేనులో భూమి ఆరోగ్యం పెంపొందించడంలో భాగంగా నవధాన్య సాగు చేసిన చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి సాగు యొక్క ఫలితాలను రైతులకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీఐ అసిస్టెంట్ మేనేజర్ ఎం.మల్లేష్. క్షేత్ర సహాయకుడు రావుల రాకేష్ మాట్లాడుతూ రైతులు కంది,పెసర, మినుములు. గోధుమలు.బబ్బెర,మొక్కజొన్న, శనగ, ఉలువలు,రాగులు,గోదుమలు,జొన్నలు వంటి 9 రకాల పప్పుదినుసులు,చిరుధాన్యాలు కలిపి ఎకరాకు సుమారు 10 kg వరకు చేనులో చల్లుకుని, పూత దశలో నేలలో కలియదున్నాలి అని,తద్వారా నేలలో



నత్రజని స్థిరీకరణ జరుగుతుంది అని, నేలలో నత్రజని 5-6%,భాస్వరం6-8%, పోటాష్10% వరకు లభ్యమవుతాయని. బోరాను,జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అందుబాటులోకి వస్తాయని. నేలలో కార్బన్ స్టేరీకరణ జరుగుతుందని తెలపడం జరిగింది . వీటితో పాటు గా నేలలో సూక్ష్మ జీవులు క్రియాశీలమవుతాయని .నేలలో నీటిని పట్టి ఉంచే



స్వభావం పెరుగుతుందని, నేలలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని మరియు రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చని తెలపడం జరిగింది.

ఈ పద్ధతి పాటించడం వలన తన చేనులో వానపాములు కూడా వృద్ధి చెందాయని రైతు మల్లయ్య వివరించడం జరిగింది

ఈ లాభాలను గమనించి రైతులందరూ ఈ పద్ధతి పాటించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచపల్లి మరియు మల్లన్నపల్లి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ హయాంలోనే... రొంపికుంట గ్రామ అభివృద్ధి..!

- 16 నెలల్లో 50 లక్షల నిధులు ఇచ్చారు.
- మా గ్రామాన్ని ఫైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారు.
- మా రొంపికుంట గ్రామానికి పుట్ట మధు చేసింది ఏమిలేదు....
- విలేకర్ల సమావేశంలో రొంపికుంట కాంగ్రెస్ నాయకులు...!



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామం కాంగ్రెస్ పరిపాలన కాలంలోనే అభివృద్ధి చెందుతూ వచ్చిందని, గత 16 నెలల కాలంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంపూర్ణ సహారంతో రూ, 50 లక్షల నిధులు మంజూరయ్యాయని రొంపికుంట గ్రామ కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెల్లడించారు.కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.

మంత్రి శ్రీధర్ బాబు ప్రత్తిపాదనతోనే మా రొంపికుంట గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఫైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

ఈ నేపథ్యంలోనే మా రొంపికుంట గ్రామంలో ఇందిరమ్మ గృహాలు 200లకు పైగా మంజూరు అయ్యాయన్నారు. ఇందులో ఇప్పటికే 50 మంది ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించారని, ఇందులో కొంత మందికి మొదటి విడతగా రూ, లక్ష చొప్పున వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం కూడా జరిగిందన్నారు.మా గ్రామ అభివృద్ధి కి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారనీ ,దుద్దిల్ల కుటుంబంతోనే పుట్ట మధు రాజకీయంగా ఎదిగాడని ,నేడు వారి కుటుంబాన్ని విమర్శించే నైతిక హర్హత లేదన్నారు.పుట్ట మధు ఎమ్మెల్యే గా, జడ్పి చైర్మన్ గా పదవులు నిర్వహించిన పదేళ్ల కాలంలో రొంపికుంట గ్రామ అభివృద్ధి కి చేసింది శూన్యమన్నారు. రొంపికుంటలో మరోమారు పుట్ట మధు మీటింగులు పెడితే.. పరిణామాలు వేరే విధంగా ఉంటాయని, ఇక పై దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శ్రీధర్ బాబుకు మా రొంపికుంట గ్రామం పై ఉన్న మమకారంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారనీ,పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టారనీ,మా ఊరు అభివృద్ధికి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధి పురోగతి సాధిస్తూ.. ముందుకు సాగుతుందని వెల్లడించారు.మచ్చలేని నాయకుడుమంత్రి శ్రీధర్ బాబు అని కొనియాడారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఇప్పుడు గింజ కటింగ్ లేకుండా దాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, రైతు బరోసా.. అందిస్తున్నాం.. రైతులకు బోనస్ అందజేస్తున్నాం.. రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంతోషంగా ఉన్నారాన్నారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రొంపకుంట గ్రామ అభివృద్ధికి చేసిందేమిటో చెప్పగలరా ?.. మీ హయాంలో నయాపైసా అభివృద్ధి జరగలేదని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో... కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కట్కం రవీందర్, కట్కం నారాయణ, కోల నర్సాగౌడ్, కమ్మగోని మల్లయ్య గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, గుమ్మడి సతీష్, బాద్రపు శంకర్, చొప్పరి గట్టయ్య, తాళ్ళ లక్ష్మీనారాయణ, గుమ్మడి వెంకన్న, వడ్లకొండ అభి, గుమ్మడి రాజ్ కుమార్, కోల సత్తయ్య గౌడ్, వడ్లకొండ నర్సయ్య గౌడ్, పడాల మల్లేష్, పులిపాక మొండి, గన్నెవరపు నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎంపీ పట్ల ప్రోటోకాల్ పాటించని ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి



- ఖనిలో ప్లకార్డులతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ పాటించని రాష్ట్ర దేవాదాయ శాఖ ఆఫీసర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. పట్టణంలోని టి-జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లీడర్లు మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ప్రోటోకాల్ పరిధిలోకి రాడా ? అని ప్రశ్నించారు. దళిత ఎంపి అనే ఆయనను అవమానించేలా దేవాదాయ శాఖ ఆఫీసర్లు వ్యవహరించారని, కనీస సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా సరస్వతీ పుష్కరాల సందర్భంగా అధికారికంగా ముద్రించిన ప్లెక్సీలలో కూడా ఎంపీ పొటో లేకుండా చేశారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రోటోకాల్ పాటించి ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానం అందించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లీడర్లు రాచకొండ కోటేశ్వర్లు, మల్లేశ్ యాదవ్, తిప్పారపు మధు, నర్సింగ్ దొర, ముచ్చకుర్తి మహేష్, కృష్ణ, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, రౌతు శ్రీకాంత్, టంగుటూరి మహేందర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి ఆటో సమస్యలపై వినతి పత్రం:



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్త ఆటో రథయాత్రలో భాగంగా 23వ రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం అయినా కొడంగల్ కు చేరుకోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లో ఆఫీసర్ కు వినతిపత్రం ఇవ్వడం జరుగింది. అనంతరం ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఆటో సమస్యలను తీసుకురావడం కోసం, ఆటో సమస్యల పరిష్కరమ్ కోసం రాష్ట్రంలో 33 రోజులపాటు ఆటో రథయాత్ర కొనసాగుతున్నందున ఈనెల 27న హైదరాబాదులో ఆటో ఆకలికేకల మహాసభ నిర్వహించదల్చామని, దానికంటే ముందే ముఖ్యమంత్రి ఆటో సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని,మహాలక్ష్మి పథకం ద్వారా ఆటోలకు తీవ్ర నష్టం జరుగుతుందని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో జేఏసీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అశోక్,నర్సింలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితుడిని చితకబాదిన ఎస్ఐ భార్గవ్ సస్పెండ్ చేయాలి

- ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి
- టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్

**కరపత్రం ప్రతినిధి-సైదాపూర్:**

సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ చితక బాదాడని, వెంటనే ఎస్సై భార్గవ్ ను సస్పెండ్ చేయాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. శనివారం బాధితుడు మహేందర్ ను తిప్పారపు సంపత్ పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ దళితుడిపై సైకోగా ప్రవర్తించి విపరీతంగా కొట్టడం జరిగిందని ఆరోపించారు. బత్తుల మహేందర్ అనే దళిత యువకుడు బైక్ పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేశారని, అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావారా అంటూ దుర్భాషలాడాడని



ఆరోపించారు. మహేందర్ ను తిట్టడమే కాకుండా అవహేళన చేసి మాట్లాడుతూ బెదిరించి జైలుకు పంపుతానని తనదే తప్పని మహేందర్ తో ఒక లేఖ రాయించుకున్నాడని తెలిపారు. అదే రోజు రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్చగా చెవుల కెళ్ళి విపరీతంగా రక్తం రావడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రికి పంపారన్నారు. అక్కడ డాక్టర్లు అన్నీ పరీక్షలు నిర్వహించగా రెండు చెవులు కూడా కర్ణభేరీలు పగిలాయని, వెంటనే ఆపరేషన్ చేయాలని లేనియెడల చెవులు వినపడని డాక్టర్లు సూచన చేశారన్నారు. దీంతో దళిత కుటుంబం ఆవేదనతో ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారని, ఇలాంటి కీచక ఎస్సై దౌర్జన్యానికి ఒక దళిత యువకుడు బలి కావడం చాలా బాధాకరమన్నారు. ఎస్సై భార్గవ్ ఫ్రెండ్లీ పోలీసు మరిచి ఒక రాక్షసుడిగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, భార్గవ్ లాంటి ఎస్ఐలు ఈ సమాజంలో చీడపురుగులుగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమాజాన్ని మార్చవలసిన పోలీసు వ్యవస్థ ఇలా ప్రవర్తించడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు:



- అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా:
- 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు:

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండల్గంలోని పిల్లిపల్లె కి చెందిన పిడుగు రాములు కి రూ 2,50,000 ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు.శనివారం మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండల్గంలోని పిల్లిపల్లె కి చెందిన పిడుగు రాములు కి రూ 2,50,000 ఎల్ ఓ సి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన(2,50,000 ఎల్ ఓ సి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సి ఏం అర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.2 లక్షల 50 రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి... వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 17**

తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము. శనివారం రోజున జమ్మికుంటలో మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ ఓనలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని. రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అన్నారు. కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం రోజున సుమారు 40 లక్షల విలువైన 20 కింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధనం



చేసుకున్నారు అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయశాఖ, పోలీస్, మరియు టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని. రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నీ తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

# అర్హులకు రేషన్ కార్డులు అందేలా పని చేయండి. చౌక డిపో డీలర్లకు సూచించిన తాసిల్దార్ కిరణ్ కుమార్.

- రేషన్ సక్రమంగా ఇవ్వకపోతే చర్యలు తప్పవు. కిరణ్ కుమార్
- ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి.
- ఉద్యోగాలలో చేరిన వారి పేర్లు తొలగింపుకు అవకాశం ఇప్పించాలి.

**పల్నాడు బ్యూరో కరపత్రం ప్రతినిధి మే 17.**

పల్నాడు జిల్లా ,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల తాసిల్దార్ ఆఫీస్ నందు ది 17.05.2025. నాడు రేషన్ కార్డు అంశంలో అర్హులకు న్యాయం చేసేందుకు తమతో పాటు చౌక డిపోల డీలర్లు కూడా సమిష్టి కృషి చేయాలని మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ తన కార్యాలయంలో శనివారం నాడు రేషన్ కార్డు అంశంలో మార్పులు, చేర్పులు అంశం గురించి డీలర్లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డు అంశంలో మార్పులు చేర్పుల కోసం ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. నూతన కార్డు కొరకు, ఇప్పటికే ఉన్న కార్డుతో అదనంగా కుటుంబ సభ్యుల యాడింగ్, మరణించిన, వివాహం ఆయన కుటుంబ సభ్యుల తొలగింపు , యాడింగ్ ఇప్పటికే ఉన్న కార్డుదారులలో రాంగ్ ఆధార్ నమోదు కావటం, ఇప్పటికే ఉన్న కార్డుదారులు తమ రేషన్ కార్డును ఒకచోట నుండి మరోచోటకి మార్చుకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు, రేషన్ కార్డు ఉన్నవారికి విద్య వైద్యం ఆరోగ్యం అవసరమైన ధృవీకరణ పత్రాలను జారీ చేయడం తదితర ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలకు అని గుర్తు చేశారు. మీ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద అవసరమైన దరఖాస్తులను ఇప్పించి అప్లోడ్ చేయించాలన్నారు. వివాహ సర్టిఫికేట్ తో పని లేకుండా ప్రస్తుతం కార్డు లోని వివాహం అయితే తొలగింపునకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు వివరించారు. మాచర్ల మండలం టౌన్ పరిధిలో 31వేల రేషన్ కార్డులు ఉన్నాయని వారందరికీ ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన సవరణలు చేసే ప్రక్రియలో చౌక డిపో డీలర్ల క్రియాశీలక పాత్ర



వహించాలన్నారు. చౌక డిపో డీలర్ల కార్డుదారులతో కలిసి వారి సమస్యలను తెలుసుకొని మాకు తెలియజేస్తే వాటి పరిష్కరించేందుకు ఉన్నత అధికారులు కు నివేదిక పంపే కార్యక్రమం చేస్తామని తెలిపారు. రేషన్ కార్డు అంశంలో ఇన్ని రకాల మార్పులకు అవకాశం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఇటువంటి అవకాశం పదేపదే ఇవ్వదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులకు న్యాయం చేసే పక్రిలో తమతోపాటు చౌక డిపో డీలర్లు చురుకుగా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సి స్ డి టి జి రమణ, అరే అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి.**

ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసే బియ్యం షుగర్ ఉత్తరాలకు సక్రమంగా పంపిణీ చేయకపోతే చౌక డిపో డీలర్ల పై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్వో డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల నియోజకవర్గస్థాయిలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సాక్షాత్తు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి బియ్యం తదితర సక్రమంగా ప్రజలకు పంపిణీ కావటం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో కిరణ్ కుమార్ మాట్లాడుతూ బియ్యం తదితర సక్రమంగా పంపిణీ చేయాలని, తమకు ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇళ్ల స్థలాలకు కూడా అర్హులను అర్జీలు ఇవ్వవచ్చని అర్హులతో జాబితాను ఆయా సచివాలయాలలో ఇప్పించాలని సూచించారు.

**ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి..**

రేషన్ కార్డు అంశంలో ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలని పలువురు చౌక్ డిపో డీలర్లు ఎమ్మార్వో కిరణ్ కుమార్ కు సూచించారు. అడ్రస్ మార్పు ఫోన్ నెంబర్ యాడింగ్ ఈ కేవైసీ తదితర సమస్యలు పరిష్కారం కాకుండా రేషన్ కార్డులో మార్పులు చేర్పులు ఆ సమయంలో ఇబ్బందులు రావొచ్చని వివరించారు అటువంటి వారి జాబితాను తమకు అందిస్తే ఉన్నదా అధికారులతో మాట్లాడి ఆధార్ క్యాంపులను ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మార్వో తెలిపారు.

**ఉద్యోగాలలో చేరిన వారి పేర్లు తొలగింపుకు అవకాశం ఇప్పించాలి.**

ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి పథకాలతో విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించిన వారి పేర్లు రేషన్ కార్డులో నుండి తొలగింపుకు ప్రస్తుత సమయంలో ప్రభుత్వం అవకాశం కల్పించలేదని పలువురు చౌక డిపో డీలర్లు ఎమ్మార్వో దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ అంశంపై పలువురు డీలర్లు ఉద్యోగాలు సాధించిన వారి వల్ల తమ కార్డులు పోకుండా వారి పేర్లు తొలగించాలని పలువురు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం అలాంటి అవకాశం లేదని మీ ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేసి ఉద్యోగాలు సాధించిన వారి పేర్లు గుర్తించి కార్డులో నుంచి తల్లిదండ్రుల అంగీకారంతో ఎక్కడో ఉద్యోగాలు చేసే తమ పిల్లల పేర్లు తొలగింపునకు అవకాశం ఇప్పించాలని పలువులు కోరుతున్నట్లు వివరించారు. ఉద్యోగాలు చేసే పిల్లలను సాకు గా చూపించి తమ రేషన్ కార్డులను తొలగించి ఇతర కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను దూరం చేయకుండా సాయం చేయాలని పలువురు కార్డుదారులు అడుగుతున్నట్లు వివరించారు. ఎమ్మార్వో కిరణ్ కుమార్ స్పందిస్తూ అటువంటి వారి జాబితాను సిద్ధం చేసి అందించవలసిందిగా మరియు ప్రభుత్వం వారు ఆ అవకాశం ఇచ్చినప్పుడు వారి ప్రక్రియను ముగించవచ్చు అని తెలిపారు.

## ఒంటిమిట్ట సమస్యలు పరిష్కరించాలని కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రికి చామర్తి వినతి



**ఒంటిమిట్ట కరపత్రం ప్రతినిధి మే 17**

ఒంటిమిట్ట మండల సమస్యలు పరిష్కరించాలని కడప జిల్లా ఇన్చార్జి మంత్రిని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజుతో కలిసి ఒంటిమిట్ట టిడిపి నాయకులు సవితమ్మ కు విజ్ఞప్తి చేశారుచేశారు కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సవితమ్మ ని పెనుకొండ వారి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల సమస్యల మీద పలు విషయాల మీద చర్చించి కలెక్టర్ కి అలాగే మన జిల్లా ఎస్పీ కి మరియు ఆర్డీవో కి కొన్ని సమస్యల మీద మంత్రివర్యులు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం నాయకులు గజ్జల నరసింహారెడ్డి ఎస్వి రమణ బొబ్బిలి రాయుడు రోశయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**ఒంటిమిట్ట ,కరపత్రం ప్రతినిధి న్యూస్ ,మే 17:**

ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒంటిమిట్ట తాసిల్దార్ రవణమ్మ ఎంపీడీవో గౌస్ భాషాలు పిలుపునిచ్చారు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతి మూడ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు అధికారులు ప్రజలు భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## ఈతకు వెళ్లి యువకుడు మృతి



**కరపత్రం ప్రతినిధి చిలమత్తూరు (మే17)**

చిలమత్తూరు మండలం మరవకొత్తపల్లి గ్రామం ఎస్ సి కాలనీ చెందిన సోము శేఖర్ (28) శనివారం చేనేపల్లి సమీపంలో ఉన్న బావికి ఈతకు వెళ్ళాడు. ఈత కొడుతుండగా అతనికి పిట్స్ రావడంతో నీళ్లలో మునిగి మృతి చెందినటట్లు స్థానికులు తెలిపారు

## ఆఫీసు పనివేళల్లో అందుబాటులో లేని సిబ్బందిపై చర్యలు-మదనపల్లి



**కరపత్రం ప్రతినిధి మదనపల్లి,17 మే 2025:**

మదనపల్లి గ్రామీణ మండలం బసినికొండ వన్ సచివాలయాన్ని శనివారం ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అదే సమయం లో పలువురు సిబ్బంది అందుబాటులో లేరు. ఆఫీసు పనివేళల్లో అందుబాటులో లేని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు రికమెండ్ చేసినట్లు ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు.

## మంత్రి నాదేండ్ల మరియు ఎమ్మెల్యే చిర్రి ఆదేశాలతో ఏజన్సీ వాసులకు బస్సు ఏర్పాటు



**కరపత్రం ప్రతినిధి కొయ్యలగూడెం మండల మే17,**

ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం లో ఇటీవలే పర్యటించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ కి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో పులిరామన్నగూడెం వాసులు పలు సమస్యల్లో భాగం గా రవాణా సౌకర్యర్థం బస్సు సర్వీస్ కోసం చెప్పారు, అప్పుడు ఈ సమస్య పై ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి ఆదేశాలతో శనివారం ఉదయం జంగారెడ్డిగూడెం ఏపీఎస్ఆర్టీసీ అధికారులు జంగారెడ్డిగూడెం నుండి కన్నాపురం, మీదుగా పులిరామన్నగూడెం వరకు బస్సు సర్వీస్ సదుపాయాన్ని కల్పించారు. దీనితో గిరిజన ప్రజల ముఖాల్లో చిరునవ్వులు పులకరించాయి. మొదటి సారి ఎన్నడూ లేని విధం గా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సారద్యం లో మంత్రి పర్యటన అనంతరం గిరిపుత్రుల సమస్యలను పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డిపో మేనేజర్ గంగాధర్ రావు, సినియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి, డి.సి.యన్.వి.డి.రావు , ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి, ఈరోజు కండక్టర్ యస్.యన్.శివకాంత్ , మరియు డ్రైవర్, పులిరామన్నగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సున్నం.నాగేశ్వరరావు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవ జీవితానికి భారతం ఒక స్ఫూర్తిదాయకం





- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- మహాభారతానికి లక్ష రూపాయలు, కళాకారులకు 10, వేలు విరాళం అందజేసిన మంత్రి

**రామాపురం,కరపత్రం ప్రతినిధి మే 17:-**

మానవ సమాజానికి భారతం ఒక స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండల కేంద్రంలో మహాభారత యజ్ఞ ముగింపు కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...తింటే గారెలు తినాలి వింటే భారమే వినాలని మహాభారతం ఎంత విన్నా ఇంకా వినాలనిపిస్తుందన్నారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో జరిగే మహాభారతానికి జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. మహాభారతం పూర్వం నుంచి మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ధర్మం వైపు ప్రతి మనిషి నడవాలని మహాభారతాన్ని ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 11 రోజులు పాటు జరిగే మహాభారతంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా దిగ్విజయంగా పూర్తి చేసినందుకు మహాభారతం నిర్వాహకులకు మంత్రివర్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది మహాభారతం మరింత ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులను మహాభారతం నిర్వాహకులు పూల మాలలు, దృశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మహాభారతానికి రూ.1 లక్ష రూపాయలు, కళాకారులకు రూ.10 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి, భవన వెంకటరామిరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, మహాభారతం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై గ్రామ సర్పంచుల తోనే ఉపాధి నిధుల చెల్లింపులు..రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆదేశం



**పల్నాడు బ్యూరో కరపత్రం ప్రతినిధి మే 17.**

రాష్ట్రంలో ఉపాధి నిధులను గ్రామ సర్పంచుల ఆధ్వర్యాన చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆర్థిక వికేంద్రీకరణ విభాగం డైరెక్టర్ రామ్ ప్రతాప్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఎపి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల కోసం మెటీరియల్ సప్లైదారులకు చెల్లించే నిధులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఒ) ద్వారా చెల్లించే విధానం 2021లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఈ విధానం సరికాదని కేంద్ర మంత్రిత్వశాఖ పేర్కొంది.

## నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ , కార్పోరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి:



**– జార్జిరెడ్డి పి డి ఎస్ యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రత్నా నరేష్:**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ , కార్పోరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలనీ జార్జిరెడ్డి పి డి ఎస్ యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రత్నా నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎం ఈ ఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పెద్దపల్లి జిల్లా,మండల పరిధిలో ప్రైవేట్ ,కార్పోరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయనీ, అధిక ఫీజులు విద్యార్థుల నుండి వసూళ్లు చేస్తున్నాయనీ ,ఇటువంటి విద్యా సంస్థలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జార్జిరెడ్డి పి డి ఎస్ యు పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుందనీ ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అక్షిత్,రాజు,తేజ,రవి,మహేష్ లు పాల్గొన్నారు.

## మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ముఖ్య విజ్ఞప్తి



**కరపత్రం ప్రతినిధి మే 17, మాచర్ల**

రేపు అనగా 18.05.2025 ఆదివారం మాచర్ల 132 కెవి సబ్ స్టేషన్ లో లైన్స్ ఓరియంటేషన్లో భాగంగా 33 కె వి వెల్దుర్తి -2 ఫీడర్, 33 కెవి ఎన్ఎస్ డ్యామ్ ఫీడర్ మరియు 33 కెవి రెంటచింతల ఫీడర్ లను ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 7:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నది. కావున 33 కెవి ఫీడర్స్ పరిధిలోని 33/11కెవి రింగ్ రోడ్డు సబ్ స్టేషన్, 33/11కెవి రైట్ కెనాల్ సబ్ స్టేషన్, 33/11కెవి కొప్పునూరు సబ్ స్టేషన్, 33/11కెవి తాళ్లపల్లి సబ్ స్టేషన్, 33/11కెవి ద్వారకాపూరి సబ్టేషన్, 33/11కెవి రాయవరం సబ్ స్టేషన్, 33/11కెవి పోలేపల్లి సబ్ స్టేషన్స్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించవలసిందిగా మాచర్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓఎస్డి ఎ.రామయ్య కోరారు.